**అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ విజయవాడ సెంట్రల్ జోన్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 25-04-2017.**

# క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఏడుగురి నిందితులు అరెస్టు

నగరంలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో పటమట పోలీస్ స్టేషన్ పరిధి ఎనికేపాడులో ఒక అపార్ట్మెంట్ ను కేంద్రంగా చేసుకుని గత కొంత కాలంగా సెల్‌ఫోన్‌లు ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు వచ్చిన పక్క సమాచారం మేరకు టాస్క్‌ఫోర్సు, ఎ.సి.పి గారు మరియు పటమట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గారు వారి సిబ్బందితో కలసి రైడ్ చేయగా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఏడుగురి నిందితులను ది.24.04.2017న అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.1,13,000/- నగదు, 13 సెల్‌ఫోన్‌లు, 2-కార్లు, 1-ల్యాప్ టాప్ మరియు 1-ఎల్.ఇ.డి టి.వి లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే.... 1) మిరియాల వెకట నాగ ఈశ్వర రావు (39సం౹౹) బుక్కీగా ఉండి ఇతను గుడివాడకు చెందిన వాడు ఇతనికి పాత నేరచరిత్రకలవాడు ఇతను గతంలో క్రికెట్ బెట్టింగ్ కేసులో అరెస్టు అయినాడు ఇతనితో పాటు 2) గోగం సురేష్ (25సం౹౹), 3) పొట్టి రాజు (38సం౹౹), 4) వేగిరెడ్డి శ్రీనివాస రావు (38సం౹౹), 5) వెలగ అజయ్ బాస్కర్ (52సం౹౹), 6) మైనేని దుర్గా ప్రసాద్ (38సం౹౹), 7) లుక్క వీర రాఘవలు (48సం౹౹) ఈ క్రమంలో వీరుంతా కలిసి స్నూకర్ పాయింట్‌లో క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్నారు. వీరు సులబంగా డబ్బును సంపాధించాలనే ఉద్ధేశంతో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ది.24.04.2017న తేది జరుగుతున్న ఐ.పి.యల్ క్రికెట్ మ్యాచ్ సమయంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వచ్చిన పక్క సమాచారం మేరకు టాస్క్‌ఫోర్సు, ఎ.సి.పి గారు మరియు పటమట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గారు వారి సిబ్బందితో కలసి రైడ్ చేయగా పటమట, ఎనికేపాడు, ప్లాట్ నెం.002, మహితా నివాస్ అపార్ట్మెంట్ ను కేంద్రంగా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఏడుగురు నిందితులను అదుపులోనికి తీసుకుని వారివద్ద నుండి రూ.1,13,000/- నగదు, 13 సెల్‌ఫోన్‌లు, 2-కార్లు, 1-ల్యాప్ టాప్ మరియు1-ఎల్.ఇ.డి. టి.వి లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

--xx--